మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| రంగారెడ్డి | గురువారం | 04-12-2025 | సంపుటి : 14 | సంచిక :178 | పేజీలు :8 | వెల : 3 రూ |
| RangaReddy | Thursday | 04-12-2025 | Volume :14 | Issue:178 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## బీజేపీకి తెలంగాణ రుచి చూపిస్తాం:




హైదరాబాద్, డిసెంబర్ 03 (నమస్తే హైదరాబాద్) : కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు విడుదల చేయకుంటే పోరాటం తప్పదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అంటే ఏమిటో బీజేపీకి రుచి చూపిస్తామని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధానిని నిధులు అడగడం మన బాధ్యత అని పేర్కొన్నారు.నిధులు ఇవ్వకుంటే.. రాష్ట్రంలో బీజేపీని ప్రజలు నేలమట్టం చేస్తారంటూ ఆయన జోస్యం చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో డీసీసీ అధ్యక్షుల సమావేశంలో సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫ్యూచర్ సిటీకి నిధులు ఇవ్వాలంటూ ప్రధాని మోదీని కలిసి విజ్ఞప్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ రైజింగ్

# సదస్సుకు రండి

### ఢిల్లీలో కొనసాగుతున్న తెలంగాణ సీఎం రేవంత్ పర్యటన.. ప్రధాని మోదీ, రాహుల్‌తో భేటీ

డిసెంబర్ 03 (నమస్తే హైదరాబాద్) : పాతికేళ్ల టార్గెట్.. ఫ్యూచర్‌కు రోడ్ మ్యాప్. తెలంగాణ రైజింగ్ 2047 అంటే.. రాష్ట్ర భవిష్యత్తుకే విజన్ డాక్యుమెంట్ అంటోంది రేవంత్ సర్కార్. రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అయ్యేలా పక్కా ప్రణాళికలు రచిస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వ. అతి త్వరలోనే జరగబోయే గ్లోబల్ సమ్మిట్.. గ్రాండ్‌గా జరగాలి. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్ప దీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా అతిరథ మహారథులను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ఢిల్లీ పర్యటన చేపట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్? సమ్మిట్‌కు రావాలంటూ ప్రధాని నరేంద్ర మోదీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. పార్లమెంట్?లో ప్రధానితో జరిగిన ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను ప్రధానికి అందించారు ముఖ్యమంత్రి రేవంత్. కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్న వికసి త్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగు ణంగా.. 3 ట్రిలియన్? డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని సీఎం ప్రధానికి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్? డాక్యుమెంట్?ను గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరించనున్నట్లు సీఎం ప్రధానికి వివరించారు.





తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం ప్రధానికి విజ్ఞప్తి చేశా రు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు తగిన అనుమతులు ఇవ్వాల ని కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలను ఇప్ప టికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అంద జేసింది. రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయమయ్యే ఈ ప్రాజెక్టును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేప ట్టేందుకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజనల్ రింగ్

2లో

## డీజీసీఏ కీలక నిర్ణయం..




ఇంటర్నెట్ డెస్క్: దేశవ్యాప్తంగా విమానా సర్వీసుల్లో అవరోధరం ఏర్పడింది. ఈ మేరకు సుమారు 1200పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్టు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తెలిపింది. ఎయిర్‌పోర్టుల్లో సాంకేతిక సమస్యల కారణంగానే ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది డీజీసీఏ. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. డీజీసీఏ తీసుకున్న తాజా నిర్ణయంతో ఎయిర్‌పోర్టుల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇలా ఉన్నట్టుండి తమ నిర్ణయాన్ని వెల్లడిస్తే తమ పరిస్థితి ఏమిటని విమానయాన అధికారులపై మండిపడుతున్నారు.

## రవికి పోలీసులు బంఫర్ ఆఫర్.. !



హైదరాబాద్, డిసెంబర్ 03 (నమస్తే హైదరాబాద్) : టెక్నాలజీపై ఉన్న పట్టుతో కొత్త సినిమాలను పైరసీ చేసి.. చిత్ర పరిశ్రమకు ఐ బొమ్మ రవి చుక్కలు చూపించారు. అలాంటి రవికి పోలీసులు బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అతడి తెలివితేటలను విచారణలో భాగంగా పోలీస్ ఉన్నతాధికారులు గుర్తించారు. పోలీసు శాఖలోని సైబర్ క్రైమ్ విభాగంలో పని చేస్తావా? అంటూ రవిని వారు అడిగినట్లు సమాచారం. మంచి జీతం సైతం ఇస్తామని అతడికి ఆఫర్ చేశారని తెలుస్తోంది. రవి మాత్రం వారి ఇచ్చిన ఆఫర్‌ను తిరస్కరించారట.ఇమ్మడి రవిని కస్టడీలోకి తీసుకుని విచారించిన పోలీసులు అనేక కొత్త విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా 'ఐ బొమ్మ క్లోజ్ అయింది. కదా.. తర్వాత ఏం చేస్తావంటూ' రవిని పోలీసులు ప్రశ్నించారు. కరేబియన్ దీవుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేస్తానని వారికి చెప్పినట్లు సమాచారం.


ఆ రెస్టారెంట్‌లో తెలంగాణ, ఆంధ్రా తోపాటు దేశంలోని వివిధ ప్రముఖ వంటకాలను ఆ దీవుల్లోని ప్రజలకు రుచి చూపించడం ద్వారా డబ్బు సంపాదిస్తానని సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. మరి ఆ రెస్టారెంట్‌కు ఏం పేరు పెడతావంటూ రవిని పోలీసులు ప్రశ్నించగా.. ఐ బొమ్మ పేరే పెడతానని రవి ఈ సందర్భంగా పోలీసులకు స్పష్టం చేసినట్లు సమాచారం.

## రీల్స్ పిచ్చి..



డిసెంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :రీల్స్ పిచ్చి కారణంగా ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. 50 అడుగుల బ్రిడ్జిపై నుంచి కింద పడి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. ఈ సంఘటన మధ్య ప్రదేశ్‌లో మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధి ంచిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఉదయ్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలోని నూర్‌నగర్ గ్రామానికి చెందిన మదన్ నూరియా అనే యువకుడు చిల్లీ సిలారీలో ఉన్న డాబాలో పని చేస్తున్నాడు. మదన్ తరచూ రీల్స్ చేస్తూ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేస్తూ ఉన్నాడు.ఈ నేపథ్యంలోనే మంగళవారం సాయంత్రం జైపూర్-జబల్‌పూర్ నేషనల్ హైవేపై ఉన్న బ్రిడ్జిపై రీల్స్ చేయడానికి వెళ్లాడు. బ్రిడ్జి సేఫ్టీవాల్‌పై నిలబడి సూర్యాస్తమయం వీడియో తీస్తూ ఉన్నాడు. ఈ నేపథ్యంలో పట్టు తప్పి కిందపడిపోయాడు. 50 అడుగుల ఎత్తు మీద నుంచి కిందప డటంతో తీవ్రగాయాలు అయ్యాయి. వెన్నెముక విరిగిపోయింది. తల పగిలి రక్తం కారు తూ ఉంది. రక్తం విపరీ తంగా పోవ టంతో అతడు స్పృహ కోల్పోయాడు. కిందపడ్డ అతడిని చూసిన డాబా సిబ్బంది హుటాహుటిన స్పందిం చారు. ఉదయ్‌పురలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. మదన్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయినట్లు ధ్రువీకరించారు. ఇక, సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. మదన్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మదన్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్‌ను చెక్ చేయగా రీల్ చేస్తుండగా అతడు ప్రమాదానికి గురయ్యాడని తేలింది. బుధవారం మదన్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తయింది. శవాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

## తొలి విడత అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు




హైదరాబాద్, డిసెంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :తెలంగాణ గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల సందడి నెలకొంది. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడాని, ఏకగ్రీవాల కోసం అభ్యర్థులు నానా ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా, పార్టీలతో సంబంధం లేకుండా నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన విజయవంతంగా పూర్తయ్యాయి. తాజాగా సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ఖరారు చేసింది ఎన్నికల సంఘం. షెడ్యూల్ ప్రకారం మొదటి విడతలో నామినేషన్లు వేసిన అభ్యర్థులు.. డిసెంబరు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి అవకాశం ఉంది. అయితే ఈ గడువు ముగియడంతో.. పోటీలో మిగిలిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ ప్రారంభం అయింది.

మూడు విడతలుగా జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఇప్పటికే రెండు దశల నామినేషన్ల ప్రక్రియ పూర్తైంది. తొలి విడతలో డిసెంబర్ 11న జరిగే పోలింగ్‌కు అభ్యర్థులకు గుర్తులు కేటాయించింది ఎన్నికల సంఘం. దీంతో సర్పంచ్ అభ్యర్థులు వారి గుర్తులను ప్రచారం చేసుకునేందుకు, తమ గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను కోరేందుకు రెడీ అవుతున్నారు. కాగా, మూడో ఎన్నికలకు బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం రెండో విడత పోలింగ్ డిసెంబర్

2లో

## హిందూ దేవుళ్లను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శ



హైదరాబాద్, డిసెంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభా వాలు గాయపరిచేలా ఉన్నాయని అన్నా రు. గతంలో కేసీఆర్ హిందుగాళ్లు, బొందు గాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణలో రైతులకు ఒక న్యాయం, పారిశ్రా మిక వేత్తలకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభు

2లో

## తెలంగాణకు పవన్ ఎప్పుడూ వ్యతిరేకమే: కవిత



హైదరాబాద్, డిసెంబర్ 03 (నమస్తే హైదరాబాద్) :ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తెలం గాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజల గురించి ఆలోచించి మాట్లాడాలని, కోనసీమ పాడవ డానికి తెలంగాణ నాయు కులే కారణ మన్న ఆయన వ్యాఖ్యలను ఖండించారు.

2లో

## ఉద్యోగాల భర్తీపై సీఎం కీలక ప్రకటన




సిద్దిపేట, డిసెంబర్ 03 (నమస్తే హైదరాబాద్) : రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఇవాళ(బుధవారం) హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

2లో

# ఢిల్లీలో కొనసాగుతున్న తెలంగాణ సీఎం రేవంత్ పర్యటన.. ప్రధాని మోదీ, రాహుల్‌తో భేటీ

రోడ్డు ఉత్తర భాగానికి కేబినెట్ ఆమోదంతో పాటు ఫైనాన్షియల్ అప్రూవల్ ఇవ్వాలని, దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్? రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, హైదరాబాద్? నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్ ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చేపట్టేలా కేంద్రం ప్రత్యేక చోరవ చూపాలని సీఎం రేవంత్ కోరారు. హైదరాబా ద నుంచి శ్రీశైలం పుణ్య క్షేత్రా నికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్? రిజర్వ్ మీదుగా మన్ననూర్? నుంచి శ్రీశైలం వరకు ఫోర్? లేన్? ఎలివేటేడ్? కారిడార్? నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదించాలని సీఎం ప్రధానికి వినతిపత్రం అందించారు.

తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు ప్రధాని మోదీతోపాటు పలువురు కేంద్రమంత్రులను కూడా కలసి గ్లోబల్ సమ్మిట్‌కి ఆహ్వానించారు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విన్ వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిసిన ముఖ్యమంత్రి ఇన్విటేషన్ అందజేశారు. రాష్ట్ర అభివృద్ధి దృక్పథం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడి అవకాశాలతోపాటు తెలంగాణ రైజింగ్%-% 2047 రోడ్‌మ్యాప్‌ను ప్రదర్శించడానికి ప్రధాన వేదికగా గ్లోబల్ సమ్మిట్ నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

మంగళారం కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున ఖర్గేకు ఇన్విటేషన్ ఇచ్చారు. ఇవాళ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసి అహ్వానించారు. అంతేకాకుండా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా సమ్మిట్‌కి ఆహ్వానిస్తోంది తెలంగాణ సర్కార్. ఇందుకోసం మంత్రులు వివిధ రాష్ట్రాలకు వెళ్తున్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%-%2025 నిర్వహిస్తోంది తెలంగాణ ప్రభుత్వం. అంతర్జాతీయ కంపెనీలు సమ్మిట్‌లో పాల్గొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

# హిందూ దేవుళ్లను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శ

త్వం రైతుల ను కాదని పారిశ్రా మికవేత్తలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. హిల్ట్ పాలసీని హడావుడిగా తీసుకు వచ్చారని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు హిల్ట్ పేరుతో నగరంలో 9 వేల ఎకరాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే జరగబోయే పరిణామాలను ముఖ్యమంత్రి అంచనా వేశారా అని నిలదీశారు. హైదరాబాద్ నగరాన్ని మరో బెంగళూరుగా మార్చాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య కారణంగా పెట్టుబడులు వెనక్కి వెళ్లాయని గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను కూడా అదే స్థితికి తీసుకురావాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో తాను ఏకైక మేధావినని గతంలో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, ఇప్పుడు మరొక మేధావి రేవంత్ రెడ్డి వచ్చారని విమర్శించారు.

## తొలి విడత సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

14న, మూడో విడత పోలింగ్ డిసెంబర 17న జరగనుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీచేసే అభ్యర్థులకు.. గుర్తులను పూర్తిగా తెలుగు అక్షర క్రమం ఆధారంగా కేటాయిస్తారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాల్లో తమ పేరును ఎలా పేర్కొంటే.. దాని ఆధారంగా కేటాయింపు ఉంటుంది. పేరులోని మొదటి అక్షరం ఆధారంగానే గుర్తులను కేటాయిస్తారు. ఉదాహరణకు, 'అరవింద్' అనే పేరుతో నామినేషన్ వేసిన వారికి.. 'వాణి' అనే పేరుతో నామినేషన్ వేసిన వారి కంటే ముందుగా గుర్తును ఇస్తారు. అంటే పేరుకు ముందు భాగంలో ఉన్న అక్షరం ప్రకారమే గుర్తుల కేటాయింపు జరుగుతుంది. అయితే బ్యాలెట్లలో తమ పేరు టాప్‌లో కనిపించాలని అభ్యర్థులు కొందరు తమ ఇంటిపేరును ముందుగా.. తర్వాత తమ పేరను నమోదు చేసుకుంటారు. మరోవైపు, సర్పంచ్ ఎన్నికల నిర్వహణ కోసం 30 ప్రత్యేక గుర్తులను కేటాయించింది ఎన్నికల సంఘం. ఈ గుర్తుల్లో ప్రాధాన్యత క్రమంలో ఉంగరం, కత్తెర, బ్యాటు, ఫుట్‌బాల్, లేడీ పర్సు, టీవీ రిమోట్, టూత్‌పేస్టు, స్పానర్ (పానా), చెత్తడబ్బా, నల్లబోర్డు, బెండకాయ, కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్‌హ్యాండిల్, టీ జల్లెడ, మంచం, టేబుల్, బ్యాటరీ లైట్, బిస్కెట్, వేణువు, చెప్పులు, గాలి బుడగ, క్రికెట్ స్టంప్స్ వంటి నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువులకు సంబంధించిన గుర్తులు కేటాయించింది. సర్పంచ్ అభ్యర్థులకు సంబంధించిన గుర్తులను గులాబీ రంగు బ్యాలెట్ పేపర్‌పై ముద్రిస్తారు.

## తెలంగాణకు పవన్ ఎప్పుడూ వ్యతిరేకమే: కవిత

తెలంగా ణ ప్రజలు ఎప్పు డూ దిష్టి పెట్టలేదని, కోనసీమ మాదిరిగా తెలంగా ణ కావాలని కోరుకున్నామని తెలిపారు. తెలంగాణ బిడ్డల మనసు గొప్పదని, తాము ఎప్పుడూ జై తెలంగాణ, జై ఆంధ్రా అని అనలేదని, ఆంధ్ర కూడా బాగుండాలని కోరుకున్నా మని పేర్కొన్నారు.

# ఉద్యోగాల భర్తీపై సీఎం కీలక ప్రకటన

చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలస్వతం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొండాపూర్ రాజరాజేశ్వరి నగర్‌లో అక్రమ వైన్‌షాప్ నిర్మాణంపై నివాసితుల ఆగ్రహం..





**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కొండాపూర్ రాజరాజేశ్వరి నగర్‌లో జరుగుతున్న అక్రమ వైన్‌షాప్ నిర్మాణంపై కాలనీవాసులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో బగ్గా వైన్స్ సంస్థ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపట్టడం, జోనింగ్ నిబంధనలు ఉల్లంఘించడం పట్ల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర అభ్యంతరాలు తెలియజేశారు. ఈ క్రమంలో వారు జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డేకు వినతిపత్రం అందజేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు తరచూ సంచరించే ఈ నివాస ప్రాంతంలో వైన్‌షాప్ ఏర్పాటు చేయడం తప్పు అని వారు పేర్కొన్నారు. నిర్మాణం జరుగుతున్న ప్రదేశం సమీపంలో పాఠశాలలు, ఇళ్ల సముదాయాలు ఉండటంతో ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని నివాసితులు తెలిపారు. అలాగే భవన నిర్మాణ ప్రమాణాలు, భద్రతా నిబంధనలు, జోనింగ్ నియమాలు ఏవీ పాటించకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బగ్గ వైన్స్‌కు ఈ ప్రాంతంలో వైన్‌షాప్ ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదో అధికారులు వెంటనే పరిశీలించాలని వారు కోరారు. అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, ఇప్పటివరకు చేసిన నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. అక్రమాలను అడ్డుకోవాల్సిన శాఖలే స్పందించకపోవడం వల్ల కాలనీవాసుల్లో అసంతృప్తి తీవ్రంగా పెరుగుతున్నట్లు వారు తెలిపారు.

# నాణ్యతలేని మిషన్ భగీరథ ట్యాంకీలు పట్టించుకోని అధికారులు

**తిరుమలగిరి డిసెంబర్ 3 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకుపోతే నిమ్మకు నీరు ఎత్తినట్టైనా లేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మంచినీటి వసత్తు కల్పించాలని సంకల్పంతో కోట్ల రూపాయలు నిధులు కేటాయించి మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు నిర్మాణం చేస్తుంటే దానికి భిన్నంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కాంటాక్ట్ మరియు సంబంధిత అధికారులు వీరిద్దరూ కుమ్మక్కై కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ కనీస నాణ్యత ప్రమానాలు పాటించకుండా మిషన్భగీరథ వాటర్ ట్యాంకీలను నిర్మాణం చేస్తున్నారు ఈ విషయాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గారికి ఎమ్మార్వో గారికి సంబంధిత అధికారులకు మెమోర్నాల ద్వారా అనేక దఫాలుగా ఇచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడం శోచనీయం క్వాలిటీ అధికారులచే మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను పరిశీలన చేయించి నాణ్యత లోపాన్ని పరిశీలించి కాంట్రాక్టర్ దారి లైసెన్సు రద్దు చేస్తూ సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తా ఉంది రోజుకు కొన్ని వేల మంది ప్రజలు ఉండే చోట ట్యాంకీలు నిర్మాణం జరుగుతా ఉన్నాయి ట్యాంకీల లోపం వల్ల ప్రమాదం జరిగితే కొన్ని వందల మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం కూడా పోచి ఉన్నది సంబంధిత అధికారులు నాకెందుకులే అనే ఉదాహరణ భావంతో అధికారులు పరిశీలన చేయడం లేదని సిపిఎం పార్టీ ఆవేదన వ్యక్తం చేస్తా ఉంది ఈ విషయాన్ని ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వాటర్ ట్యాంకీలను క్వాలిటీ అధికారులచే పరిశీలన చేయించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జనాన్ని సమీకరించి వాటర్ ట్యాంకుల పని నిర్మాణాన్ని ఆపేస్తామని డిమాండ్ చేశారు




కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు మిట్టపల్లి లక్ష్మి సిఐటియు మండల కార్యదర్శి శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎంఐయు జిల్లా నాయకులు నలుగురి రమేష్ వనం సోమయ్య పులిమామిడి భిక్షం తదితరులు పాల్గొన్నారు

# దేవరుప్పుల మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా. దేవరుప్పుల మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో జి. కళావతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, సి డబ్ల్యు ఎస్ ఎన్ లేదా చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ కొరకు ప్రభుత్వం నుండి సదరం క్యాంపులు, ఉపకరణాలు, ఫిజియోథెరపీ, అలవెన్సు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, దాంతోపాటు ఛాలెంజ్ డ్ పిల్లలు, వ్యక్తుల పట్ల సమాజంలో అందరూ సానుకూలంగా, మద్దతుతో, సామాజిక బాధ్యతతో మెలగాలని, ఆదరంగా, స్నేహపూర్వకంగా ప్రవర్తించాలని, అవసరమైన చోట తప్పక చేయూతనందించాలని అన్నారు. చిన్నారి లిఖిత తల్లి శారద మాట్లాడుతూ మన పిల్లలకు అన్నీ మనమై నడిపించాలని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు జహంగీర్ మాట్లాడుతూ తాను విద్యార్థిగా ఉన్నప్పుడు పదిమందికి పైగా అంధ విద్యార్థులకు స్క్రైబ్ గా వారి పరీక్షలు రాసానని, వారిలో కొందరు ఉద్యోగాలు చేస్తున్నారని చెబుతూ కంటతడి పెట్టారు. ఈ విద్యార్థులకు తన వంతు ప్రేమగా ఇప్పటినుండి ప్రతి సంవత్సరం ఎంఈఆర్సీకి రెండు వేల రూపాయలు ఇస్తానని తెలిపారు. ఉపాధ్యాయురాలు నిహారిక మాట్లాడుతూ మొదటిసారిగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్నానని, పాఠశాలల్లో ఈ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు. చిన్నారి రిత్విక తన పాటతో అందరినీ అలరించింది చిన్నారులు కేక్ కట్ చేసి ఆనందించారు. ఈ సందర్భంగా ముప్పై మంది విద్యార్థులకు బహుమతులందించడంతో పాటు ఇరవై మంది తల్లిదండ్రులకు సన్మానాలు చేసారు. భోజన వసతి ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో ఐఇఆర్పి శ్రీలత, స్పెషల్ టీచర్ వెంకటేశ్, ఉపాధ్యాయులు యాదగిరి, సురేష్ బాబు, ఎంఈఆర్సీ సిబ్బంది నర్సింహులు, యాకస్వామి, మంజుల, రాంచందర్‌మరియు ప్రవీణ్, సుజాత, దేవేంద్ర, సునిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ట్రాఫిక్ చలాన్లపై 100 శాతం రాయితీ.. వార్త పూర్తిగా అవాస్తవం

గత కొన్ని రోజుల నుంచి ట్రాఫిక్ చలాన్లపై భారీగా రాయితీలు ఇస్తున్నారంటూ సామాజిక మాధ్యమాలలో విపరీతంగా వైరల్ అవుతున్న వార్తలపై హైదరాబాద్ సిటీ పోలీసులు స్పందించారు. ఈ సమాచారం పూర్తిగా అవాస్తవం అని.. ప్రజలు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ముఖ్యంగా డిసెంబర్ 13న ట్రాఫిక్ చలాన్లపై 100 శాతం వరకు తగ్గింపు ఇస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై పోలీసులు స్పష్టత ఇచ్చారు.

హైదరాబాద్ సిటీ పోలీసులు తమ అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా ఈ తప్పుడు సమాచారాన్ని ఖండించారు. డిసెంబర్ 13న ట్రాఫిక్ చలాన్లకు సంబంధించి ఎలాంటి లోక్ అదాలత్‌ను నిర్వహించడం లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ తేదీకి సంబంధించి లోక్ అదాలత్ తరఫు నుంచి కూడా అధికారిక నోటిఫికేషన్ జారీ కాలేదు. ప్రస్తుతం ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి తగ్గింపులు లేదా రాయితీలు లేవని తేల్చి చెప్పారు. చలాన్లపై 50 శాతం నుంచి 100 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నారనే వార్త తప్పు అని పేర్కొన్నారు. ఈ రాయితీలకు సంబంధించి ట్రాఫిక్ పోలీసుల నుంచి గానీ.. ఇతర ప్రభుత్వ సంస్థల నుంచి గానీ అధికారిక ప్రకటన గానీ, సమాచారం గానీ రాలేదని పేర్కొన్నారు.

ఇటువంటి అవిశ్వసనీయ సమాచారాన్ని నమ్మి మోసపోకుండా ఉండాలంటే..

4లో



# హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ఉప్పల్ బిజెపి నేతలు





**ఉప్పల్, డిసెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా హిందూ దేవులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ధర్మారెడ్డి మాట్లాడుతూ సీఎం హోదాలో ఉ ండి హిందూ దేవుళ్ళ పై అనుచిత వ్యాఖ్యానాలు చేయడం సరికాదని ఇలాంటివి మరొకసారి పున్నరావువృతం అయితే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. డివిజన్ అధ్యక్షులు ఫణీంద్ర మాట్లాడుతూ హిందూ బంధువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం తగదని ఆరు గ్యారెంటీల అమలు ఏమయ్యాయని, బీసీ రిజర్వేషన్ పేరిట ముస్లింలు బీసీలలో కలపడం అన్యాయమని, మహిళా సోదరీమణులకు ఇచ్చిన మాట నెరవేర్చకుండా విద్యార్థుల భవిష్యత్తు తో ఆడుకుంటున్న రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్తారని ఇంకొకసారి హిందూ దేవి దేవతల పైన ఇటువంటి అనవసరమైన వ్యాఖ్యానాలు చేసినట్లయితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బలవంచారి , డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ ముదిరాజ్ , కోశాధికారి దువ్వల రమేష్ , సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా , డివిజన్ ఉపాధ్యక్షులు అంజి రెడ్డి , యువమోర్చా నాయకులు ఆడెపురమేష్ , మహిళా మోర్చా నాయకురాలు మద్దెల పద్మ, కృష్ణవేణి, బిజెపి సీనియర్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి , స్వామి గౌడ్ యువ నాయకులు వెంకట సాయి ముదిరాజ్, జయరాం, వినయ్, విక్రమ్ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్ సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని బుధవారం ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలో చేపట్టిన నాలాల విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని , పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులను ఆదేశించాలని జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు, అలాగే రోడ్ల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలనీ ,మట్టి రోడ్లు ఉన్న ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం,చెరువుల సుందరీకరణ,పార్కుల అభివృద్ధి, కాలనీలలో విధి దీపాల సమర్థవంతమైన ఏర్పాటు కోసం తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు అందించడంలో ఎక్కడా రాజీ పడకూడదని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.దీనిపై జిహెచ్ఎంసి కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు.

# మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఐ ఎన్ టి యు సి నాయకులు





**ఉప్పల్, డిసెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తోటకూర వజ్రేష్ యాదవ్ ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఐ ఎన్ టి యు సి, కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఐ ఎన్ టి యు సి ఉమ్మడి రాష్ట్రం స్టేట్ సెక్రటరీ కరుణాకర్ నాయుడు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కే. పని కుమార్, కె పి హెచ్ బి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ , ఉపాధ్యక్షులు పొడుగు అప్పారావు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరావు , రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి నాయకులు మాట్లాడుతూ జిల్లాలో కార్మిక సంఘాల మద్దతు పూర్తిగా ఉంటుందని వజ్రేష్ యాదవ్ కు తెలిపారు. జిల్లాలో పార్టీ ప్రతిష్ట కోసం తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు.

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్..... అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీకి చెందిన భాగ్యమ్మ దమని, అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం మంజూరు అయ్యాయి,ఈ మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి బుధవారం ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద, ఆపదలో ఉన్న కుటుంబాలకు గొప్ప వరం అన్నారు.ప్రజాక్షేమం ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి గా వ్యవహరిస్తూ, చికిత్సకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు భరోసా ఇచ్చేలా సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స ఖర్చులు భరించలేని నిరుపేదలకు ఆపన్నహస్తం లా నిలుస్తుందని, ఇప్పటివరకు వేలాది కుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణలో మద్దతు అందించిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, చంద్రమోహన్ సాగర్, ఆనంద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ ఎంక్లేవ్ పార్కులో బోర్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, డిసెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ లోని బాలాజీ ఎంక్లే ఉద్యానవనంలో బాలాజీ ఎంక్లేవ్, రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి నూతన వాటర్ బోరు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన పార్కు పనులలో భాగంగా వాటర్ బోర్ పనులను బుధవారం ప్రారంభించినామని వీలైనంత త్వరలో కాంట్రాక్టర్ తో పార్కులో అన్ని వసతులు పూర్తి చేయిస్తానని, ప్రజలకు అందుబాటు అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఓంకార్ సింగ్, రమణ గుప్తా, శంకర్ రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, రాఘవేంద్ర నగర్ బి 2 అధ్యక్షులు ప్రొఫెసర్ రాములు, అడ్వకేట్ శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి ,కోకొండ జగన్, శ్యామ్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ రోడ్డు ప్రమాదాన్ని తప్పించిన పోలీసులు



**తిరుమలగిరి ,డిసెంబర్ 3 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల ఎక్స్ రోడ్ వద్ద లారీ నెంబర్ ఏపీ39-డబ్ల్యూహెచ్ 7218 గల వాహనం డ్రైవర్ మద్యం మత్తులోసిరిసిల్ల నుండి తొర్రూర్ రైస్ మిల్లుకు వడ్ల లారీ లోడుతో వస్తుండగా అకస్మాత్తుగా రోడ్డు మీద 40 బస్తాలు పడిపోతున్నా వాటిని గమనించినఅక్కడే ఉన్న ఎలక్షన్ డ్యూటీ టీం త్వరగా స్పందించి 1/2 కిలోమీటర్ దూరం నుండి పడిన వడ్ల బస్తాలను చాకచక్యంగా ప్రక్కకు పెట్టి వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్పందించినందుకు అక్కడ ఉన్న డ్యూటీలో ఉన్న సిబ్బందిని పనిని చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ జానీ మహ్మద్, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, పోలీస్ కానిస్టేబుల్ మురారి సైదులు, ఫోటోగ్రాఫర్ మరియు డ్రైవర్ పాల్గొన్నారు.

# ఉప్పల్ సర్కిల్ బి ఆర్ ఎస్ వి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**ఉప్పల్, డిసెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):**
ఉప్పల్ నియోజకవర్గం లోని ఉప్పల్ సర్కిల్ బి ఆర్ ఎస్ వి నూతన అధ్యక్ష కార్యదర్శులకు, కమిటీ సభ్యులను బుధవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.
అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ నియోజకవర్గం బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు వినయ్ కుమార్ యాదవ్ కార్యదర్శి వరుణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు చంద్రధర్, కమిటీ సభ్యులను ఎన్నుకోవడం ఎంతో శుభ పరిణామని ప్రతి ఒక్కరూ పార్టీకి అంకితభావంతో పనిచేయాలని కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ లో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి జిల్లా కమిటీ సభ్యులు హేమ నాథ్ రెడ్డి, నియోజకవర్గం నాయకులు అభినవ్ ,సుజిత్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఏకగ్రీవంగా ఎన్నికైన రాజా నాయక్ తండ సర్పంచ్ వార్డు సభ్యులు



**తిరుమలగిరి, డిసెంబర్ 3 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** స్థానిక సంస్థల తొలి విడతలో భాగంగా రాజ్ నాయక్ తండావాసులు ఏకగ్రీవంగా సర్పంచ్ మరియు వార్డు నెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వివరాలకు వెళితే సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో జలాల్పురం ఉమ్మడి గ్రామపంచాయతీలోని కొత్తగా ఏర్పాటు అయిన రాజ నాయక్ తండ గ్రామ ప్రజల కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ భూక్య బిచ్చు ను మరియు వార్డ్ మెంబర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచి భూక్య బిచ్చు మాట్లాడుతూ తండ అభివృద్ధికై పాటుబడతానని ఎలాంటి మోసాలకు పాల్పడనని ప్రజలకు ఎల్లవేళలా తోడు ఉంటానని అలాగే నాకు సహకరించిన రాజా నాయక్ తండా గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు..

## పోచారం మున్సిపాలిటీ విలీన ప్రక్రియ ప్రారంభం, రికార్డుల అప్పగింత



**పోచారం డిసెంబర్ 3 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్, పోచారం మున్సిపల్ రికార్డులను అన్నిటిని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ రామానుజుల రెడ్డి కి అధికారికంగా అప్ప చెప్పడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చేతివాటం...

# రైతుకు మరో ఎదురుదెబ్బ



**నమస్తే హైదరాబాద్ (ధర్మసాగర్) :**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులపై అన్యాయం కొనసాగుతూనే ఉంది.సంచి బరువు 41 కేజీలు ఉండగా, లెక్కల్లో మాత్రం రైతుకు 39 కేజీలకే పరిమితం చేస్తున్నారు. ఇప్పటికే వర్షాల ప్రభావంతో భారీ నష్టం చవిచూసిన రైతుకు ఇది మరొక పెద్ద ఎదురుదెబ్బగా మారింది. రైతు చెమటతో పండించిన ప్రతి గింజకీ న్యాయం చేయాల్సిన అధికారులు ఇదే సమయంలో మరింత జాగ్రత్తగా వ్యవస్థను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని రైతులు పేర్కొన్నారు

## తెలంగాణలో ట్రాఫిక్ చలాన్లపై 100 శాతం రాయితీ.. వార్త పూర్తిగా అవాస్తవం

ప్రజలు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. ఇటువంటి ముఖ్యమైన క్లెయిమ్‌లను నమ్మే ముందు, వాటిని ధృవీకరించుకోవడం చాలా ముఖ్యం. తప్పుడు సమాచారాన్ని నమ్మి చలాన్ల చెల్లింపు పేరుతో ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దు. వీటిపై ఎల్లప్పుడూ అధికారిక పోలీసు వెబ్‌సైట్‌లను (ఉదాహరణకు.. హైదరాబాద్ సిటీ పోలీసుల అధికారిక వెబ్‌సైట్) లేదా వారి అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను మాత్రమే తనిఖీ చేయడం మంచిది. గతంలో లోక్ అదాలత్‌లలో రాయితీలు ప్రకటించినప్పుడు.. దానికి సంబంధించిన ప్రక్రియను ముందస్తుగానే అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం దీనిపై అధికారిక ప్రకటన లేకుండా వస్తున్న వార్తలను వెంటనే తిరస్కరించడం ఉత్తమం. తప్పుడు సమాచారాన్ని ఫార్వార్డ్ చేయకుండా.. బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా.. ట్రాఫిక్ చలాన్లపై రాయితీలు కల్పించడం కరెక్ట్ కాదని.. ఇలా రాయితీ ప్రకటిస్తే వాహనదారులకు ఎలాంటి భయం ఉండదని.. నిబంధనలు ఉల్లంఘనలు ఎక్కువగా జరుగుతాయని ఇటీవల హైకోర్టు పేర్కొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణలోని వాహనదారులకు పెండింగ్ చలాన్లపై ఎలాంటి రాయితీలు ప్రకటించలేదు. దీనిపై ఫేక్ వార్తలు నమ్మోద్దని పోలీసులు క్లారిటీ ఇచ్చారు.

## నాచారం డివిజన్లో 1.85 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్, డిసెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ లో 1.85 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో బుధవారం కలిసి పనులు ప్రారంభించారు.అన్నపూర్ణ కాలనీ సీసీ రోడ్ 30 లక్షలు
ఇంద్రనగర్, 1వ ఎడమ వీధి ం సీసీ రోడ్ కు 30 లక్షలు,హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పక్క లేన్ రోడ్ 37 లక్షలు, స్నేహపురి కాలనీ పార్కు ఫెన్సింగ్ కు 20 లక్షలు,శ్రీనగర్ కాలనీ పార్కు ఫెన్సింగ్ పనులకు 10 లక్షలు,బాబానగర్ లోని రెడ్డి సమాధి వాటిక అభివృద్ధి పనులకు 58.5 లక్షల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కార్పొరేటర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాచారం డివిజన్లో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరలో పూర్తయ్యేలా అవసరమైన నిధులు తీసుకు వస్తున్నట్లు తెలిపారు. కాప్రా సర్కిల్లో నాచారం డివిజన్ కు అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్పొరేటర్ శాంతి సాయి జన్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను 80% పూర్తి చేసినట్లు మిగతా 20 శాతం పనులను త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ. బాలకృష్ణ, ఏ ఈ. వినీత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవిదేవతలను అవమానించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి: పోతగాని గోపాల్ గౌడ్








**ఉప్పల్, డిసెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హిందువులపై, హిందూ దేవిదేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నాచారం డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ హిందూ దేవి దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి బేసరత్తుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, మల్కా ప్రకాష్, పాదం
వెంకటేష్,చంద్రమౌళి,నవీన్ గౌడ్,వెంకట్ నాయక్, ఆర్. కె. నాయుడు,చిల్లా అశోక్, వెంకటేశ్వర్లు,సురేందర్, శేఖర్ గుప్త, కృష్ణ, శ్రీనివాస్ యాదవ్,ఆనంద్ కుమార్,కౌశిక్, బాలకృష్ణ,విరూపాక్షి నవీన్ రెడ్డి, శేఖర్,మంజులవాణి, కళావతి, పార్వతి మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు, హిందూ బంధువులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ పరిధిలో 1 కోటి 31 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, డిసెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలో వెంకటరమణ కాలనీలోని పార్కులో 81 లక్షల రూపాయల తో అభివృద్ధి పనులకు, బ్రహ్మపురి కాలనీ, వెంకట రమణ కాలనీలో సుమారు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ దేవేందర్ తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకువస్తూ అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. మల్లాపూర్ డివిజన్ ప్రజలు తనకు దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. డివిజన్ అభివృద్ధి కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎచ్ఎంసి కాప్రా సర్కిల్ డి.ఈ.ఈ. రూపా, ఏ.ఈ శ్రవంతి, కాలనీ వాసులు రాపోలు సతీష్, ఉపేందర్ రావు, శ్యామ్ సుందర్ రెడ్డి, హరీష్ రెడ్డి, వీరేశ్, స్థానిక నాయకులు తిగుళ్ల శ్రీనివాస్, కుంటి కృష్ణ, బోదసు లక్ష్మీనారాయణ, తండా వాసుగౌడ్, నాగరం బాబు, అల్లాడి కృష్ణ యాదవ్, భూమండ్ల శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక' ఎన్నికల తర్వాత భూధార్ కార్డులు: మంత్రి పొంగులేటి

భూభారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూభారతిని తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపరమైనవి పరిష్కరించినట్లు చెప్పారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఈ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు.



# జర్నలిస్టు మహా ధర్నాకు తరలి వెళ్ళిన ఉప్పల్ జర్నలిస్టులు






**ఉప్పల్, డిసెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి నిరసిస్తూ ఐ అండ్ పి ఆర్ కమిషనర్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన మహా ధర్నాకు మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో ధర్నాకు ఉప్పల్ నుండి అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలి వెళ్లారు, ఈ సందర్భంగా మహా ధర్నా లో ఉప్పల్ జర్నలిస్టులు తమ నిరసనలు తెలియజేశారు, ఈ ధర్నా లో టి యు డబ్ల్యూ జే సీనియర్ జర్నలిస్టులు వడ్డేపల్లి కిషోర్, వి తిరుపతిరెడ్డి, ఆరోగ్య కమిటీ చైర్మన్ చంద్రమౌళి, కార్యదర్శి ఏవి శ్రీధర్ రావు, జర్నలిస్టులు శివాజీ, యాదగిరి, శ్రవణ్, అనుదీప్, స్టాలిన్, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు

## కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ చింత సోమయ్య, చింత బిక్షమయ్య,చింత సాయి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరినారు చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కొనియాడారు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఘనవిజయం సాధించాలని కార్యకర్తలు,నాయకులకుపిలుపునిచ్చారు.

# మల్లాపూర్ కె.ఎల్.రెడ్డి నగర్ కాలనీ లోని శ్రీ దుర్గామాత దేవాలయ నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, డిసెంబర్ 3 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ కే.ఎల్.రెడ్డి నగర్ కాలనీలోని శ్రీ దుర్గామాత దేవస్థానంలో జరుగుతున్న నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి అశీస్సులు తీసుకుని అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు కేఎల్.రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

## గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పల్ల సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాడబోయిన రాజు,వడ్లకొండ కుమార్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సుందర్ రామ్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్త కు నాయకులకు పిలుపునిచ్చారు.

# ప్రతిభ ఉంటే అంగవైకల్యం అద్దురాదన్న అన్న ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ



**నమస్తే హైదరాబాద్)** ప్రతిభ ఉంటే అంగవైకల్యం అద్దురాదన్న అన్న ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ ముదినేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణ భవిత భవనంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ తన సొంత ఖర్చులతో దివ్యాంగులకు అనేక పరికరాలు అందుబాటులో లేకపోవడం వలన ఎం.పీ.పీ. సత్యనారాయణ 50,000/- వేల రూపాయలతో పరికరాలను ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఉచితంగా అందించారు. అలాగే పిల్లలకి ఇబ్బందుల దృష్ట్యా వాటర్ కూలర్ ను బహుకరించారు. నేను పదవిలో ఉన్నా లేకపోయినా దివ్యాంగులకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని వారికి తగినంత చేయుత నిస్తానని రామిశెట్టి భవిత భవనం ఉపాధ్యాయులకు తెలియచేసారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని భవిత భవనం లో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు ప్రతి సంవత్సరం దివ్యాంగుల దినోత్సవాన్ని దివ్యాంగుల పండుగలాగా జరుపుకుందామని,ఎం.పీ.పీ.రామిశెట్టి అంటూ,సభా ముఖంగా మాట్లాడుతూ లక్ష్య సాధనకు అంగవైకల్యం అడ్డు కాదని, ప్రతిభ ఉంటే దేనినైనా సాధించవచ్చున్నారు దివ్యాంగుల కోసం ఉచితంగా ప్రతి సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించి, భాదిత విద్యార్థులకు ఫిజియోథెరపీ చేస్తున్నారని ఈ అవకాశాలను కూడా ఉపయోగించుకుని వారి భవిష్యత్తుకు బంగారు బాటను వేసుకోవాలని సూచించి, సభా ముఖంగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు ఉపాధ్యాయులు ఎస్.టీ.యూ. మండల అధ్యక్షులు పుట్టి గణేష్ బాబు, దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన విందు కార్యక్రమాన్ని సత్యనారాయణ ప్రారంభించి అందరికి స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమం లోమండల విద్యాశాఖ అధికారి-1కే. నరేష్, ముదినేపల్లి జెడ్.పీ.హెచ్.ఎస్., హెచ్.ఏం.వై. విజయ్ కుమార్, ఫిజియోథెరపీ ఉపాధ్యాయులు సునీత, భవిత సెంటర్ హెచ్-1బి నీలిమ,మోహన ఫణి కుమారి మరియు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చెయ్యాలి



**నమస్తే హైదరాబాద్)** ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చెయ్యాలి అన్న ముదినేపల్లి ఏం.పీ.పీ. రామిశెట్టి సత్యనారాయణ..ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సమావేశపు మందిరంలో ఏం.పీ.పీ. రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఆయా శాఖలకు సంబంధించి అభివృద్ధి, సంక్షేమంతో పాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు...ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు దృష్టి సారించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు.అలాగే ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగాలి అని రైతులు ఎవ్వరు ఇబ్బంది పడకుండా చూడాలని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ని ఆదేశించారు,అలాగే పంచాయతీలలో వీధిదీపాలు సక్రమంగా వెలిగేలాగా చూడాలన్నారు.. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా కలసి పనిచేసి ముదినేపల్లి మండలాభివృద్ధికి తోడ్పాడాలని ఎంపీపీ కోరారు. విద్యాశాఖ అధికారితో మాట్లాడుతూ ఈ సంవత్సరం టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ లో ముదినేపల్లి మండలం మొదటి స్థానంలో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి తీసుకుని పాస్ పర్సంటేజ్ పెరిగేలాగా చూడాలన్నారు.. తూర్పుపాకల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరడంతో మొందా తుఫాను కారణంగా వృక్షం పాఠశాలపై పడడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు ఇటీవల ఎం.పీ.పీ. పరిశీలించి పక్కనే ఉన్న కమ్యూనిటీ హాల్ ను మండల పరిషత్ నిధుల నుంచి రిపేర్ వర్క్ చేపిస్తామని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా యథావిధిగా కొనసాగేలాగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అక్రమ గనుల తవ్వకాలు జరిగితే వాటిని ఆర్టీజీఎస్ ద్వారా గుర్తించండి

**నమస్తే హైదరాబాద్)**ఆంధ్రప్రదేశ్ ఎండీసీని ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో గనుల తవ్వకాలు, ఉచిత ఇసుక అమలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “లీజుకిచ్చిన గనులు కాకుండా ఇతర ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ తవ్వకాలు జరిగితే వాటిని ఆర్టీజీఎస్ వ్యవస్థ ద్వారా గుర్తించేలా చూడాలి. దీని కోసం డ్రోన్, శాటిలైట్ చిత్రాలను వినియోగించుకోవాలి. అలాగే గనుల ద్వారా వచ్చే ఆదాయం విషయంలో ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలను అంచనా వేసుకోవాలి. గనుల ద్వారా ఆదాయాన్ని పొందుతున్న రాష్ట్రాల్లో ఒడిశా మొదటి స్థానంలో ఉంది. ఆ రాష్ట్రంలో ఎలాంటి పద్ధతులను అనుసరిస్తున్నారో గమనించి వాటిని మన రాష్ట్రంలో అమలు చేసే అంశాన్ని పరిశీలించాలి. అలాగే గనుల నుంచి వచ్చే వివిధ ఖనిజాలకు సంబంధించిన ముడి సరుకును ఇతర దేశాలకు ఎగుమతి చేయడంతోపాటు ఆ ఖనిజాలకు వాల్యూ యాడెడ్ చేయడం ద్వారా దేశీయంగా వాటిని వినియోగించుకుని మరింత ఆదాయం వచ్చేలా చేయాలి. విశాఖలో పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయి. బాగా అభివృద్ధి జరగబోతోంది. ఉత్తరాంధ్ర కేంద్రంగా మెటల్ కు సంబంధించిన క్లస్టర్ ఏర్పాటు చేయండి. విశాఖలో ఏర్పాటు కాబోయే వివిధ



కంపెనీల నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా జరిగేలా చూడాలి” అని ముఖ్యమంత్రి సూచించారు.







**నమస్తే హైదరాబాద్ :** ముదినేపల్లిలో బి.జే.పీ.పార్టీ ముఖ్య అతిథిగా కోటప్రోలు ఆధ్వర్యంలో కామినేని పుట్టిన రోజు వేడుకలు కైకలూరు ఏం.ఎల్.ఎ. మాజీ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆనందాన్ని కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ముదినేపల్లిగ్రామంలో వైయస్సార్ కాలనీ లో ముదినేపల్లి మండల భారతీయ జనతా పార్టీ ముదినేపల్లి మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కామినేని శ్రీనివాస్ కి మీడియా ద్వారా కాలని ప్రజలు, బి.జే.పి.కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియచేసారు

ఈ వేడుకలలో ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బి.వి.నరసింహారావు, ముదినేపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు సత్య వోలు నాగలక్ష్మి ,ఏలూరు జిల్లా యువమోర్చాఉపాధ్యక్షుడుమొవ్వఫణీంద్ర సత్యవరప్రసాద్,బండెలవిజయసాగర్,కొల్లిపరనాగరాజు,రెడ్డినాగలక్ష్మిమొవ్వ మధు,రెడ్డి తాతారావు దాసరి ప్రకాష్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి..

## అధికారులతో జేసీ ఎస్.ఇలక్కియ సూచన..



**నమస్తే హైదరాబాద్ :** ఖరీఫ్ సీజన్ (2025-26)కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ బుధవారం విజయవాడ రూరల్ నున్నలో పర్యటించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని విక్రయించడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు మద్దతుధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించుకోవాలని.. దళారులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని పేర్కొన్నారు. జిల్లాలో 150 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. వాతావరణం మబ్బు పట్టి ఉన్నందున కల్లాల్లో ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలుతో పాటు సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యగా 2,200 టార్పాలిన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ స్థానిక చౌక ధరల దుకాణాన్ని కూడా తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు సరుకుల పంపిణీ రికార్డులను పరిశీలించారు.

# రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్


**నమస్తే హైదరాబాద్ :**పటాన్చెరు : ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ కు చెందిన సుశీల్ కుమార్ శర్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో సుశీల శర్మ కుటుంబ సభ్యులకు అందజేశారు.



# అడ్డరోడ్ లో అడ్డంగా దొరికిన మందుబాబులు..

*రింగ్ సెంటర్ లో 'డ్రంక్ అండ్ డ్రైవ్'టెస్ట్ నిర్వహించిన ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు..*

*దొరికిన వారిపై కేసులు నమోదు చేసిన ట్రాఫిక్ ఎస్ ఐ బి.లక్ష్మణరావు..*




**నమస్తే హైదరాబాద్ :** హైవే పై రోజు ఏదోఒక ఆక్సిడెంట్ జరుగుతూనే ఉంది వీటికి అనేక కారణాలు లేకపోలేదు వాటిలో ముఖ్యమైనది 'డ్రంక్ అండ్ డ్రైవ్' పీకల్లోతూ తాగి వాహనాలను నడపడమే ఎక్కువ శాతం ప్రమాదలకు దారి తీస్తుంది. అయితే ఇలాంటి ప్రమాదలను అరికట్టెందుకు ప్రభుత్వం మరియు పోలీస్ శ్యాఖ వారు అవగాహనా కార్యక్రమలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను చేస్తున్న సంగతి తెలిసిందే.బుధవారం నాడు సాయంత్రం ఇబ్రహీంపట్నం అడ్డరోడు లో సీఐ చంద్రశేఖర్ ఆదేశాలతో ట్రాఫిక్ ఎస్ ఐ బి.లక్ష్మణరావు మరియు సిబ్బంది తనఖీలు నిర్వహించగా పీకల్లోతూ మద్యం సేవించి భారీ వాహనాలు నడుపుతున్న వారిని అదుపులో తీసుకున్నారు.అనంతరం దొరికిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఎస్ఐ బి.లక్ష్మణరావు మాట్లాడుతూ జాతీయ రహదారి పై ప్రమాదలను అరికట్టెందుకు మరియు వాహనదారుల్లో అవగాహనా కల్పించేందుకు ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు తొడపడ్తాయి అని అలాగే వాహనదారులు ప్రయాణ సమయాల్లో అపరమత్తం వహించాలని అన్నారు.

# స్పందన మానసిక వికాస కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**దివ్యాంగుల హక్కులు, శ్రేయస్సు సమాజంలో సమాన భాగస్వామ్యంపై అవగాహన అవసరం**

**గన్నవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) డాక్టర్ యస్.అరుణ**




**నమస్తే హైదరాబాద్ :** హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో గన్నవరం మండలం దావాజిగూడెంలో ఉన్న స్పందన మానసిక వికాస కేంద్రం నందు బుధవారం నాడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గన్నవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) డాక్టర్ యస్.అరుణ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, శ్రేయస్సు సమాజంలో సమాన భాగస్వామ్యంపై అవగాహన పెంపొందించడం అత్యంత ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దివ్యాంగులను ఆదరించడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాల్సిన అవసరం ఉందని, స్పందన మానసిక వికాస కేంద్రంలో దివ్యాంగులకు చేస్తున్న సేవలు ప్రశంసించనీయమని జడ్జి డాక్టర్ అరుణశ్రీ అన్నారు. ఆర్థిక నిపుణులు గన్నే వెంకటరావు మాట్లాడుతూసమాజంలో సాధారణ పిల్లలకే పూర్తిస్థాయి ఆదరణ అందని ఈ రోజుల్లో, దివ్యాంగ బాలలను అక్కున చేర్చుకుని సేవలందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్%-%రజిత దంపతుల సేవలు అపూర్వమని ఆయన ప్రశంసించారు. స్పందన మానసిక వికాస కేంద్రంలో ఉచిత విద్యా, వైద్య రవాణా, భోజనం వంటి సేవలతో పాటు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ఎంతో అభినందనీయమని జివిఆర్ ఉన్నారు

గుడివాడ ప్రభుత్వ హోమియో మెడికల్ కాలేజీ రిటైర్డ్ ప్రొఫెసర్ శివశంకర్ మాట్లాడుతూదివ్యాంగులకు దివ్యమైన సేవలు అందించడం చాలా పెద్ద మనసు, ఓర్పు మరియు సేవాభావం కావాలని ఆయన తెలిపారు. దివ్యాంగ బాలలను సొంత పిల్లలుగా భావించి చూసుకుంటున్న సంస్థ చైర్మన్ వెంకట్ ఈరోజు సమాజంలో ఎంతో మందికి ఆదర్శమని డాక్టర్ శివశంకర్ కొనియాడారు.

కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పలు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని భోజన ఏర్పాట్లు చేసిన ముస్తాబాదు షిరిడి నాగ సాయి బాబా మరియు విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం అర్చకులు సామాజికవేత్త ఇటికల నాగ పవన్ కుమార్ గారికి, మెమొంటోస్ అందించిన సాయిరాం ఎంటర్ప్రైజెస్ చైర్మన్ గొంతెన రాజకుమార్ కి బహుమతులు అందించిన సాయి జ్ఞాన యజ్ఞం ట్రస్ట్ చైర్మన్ తిరుపతిరావు కి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయవాడ వెంకట మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొత్తం శెట్టి దుర్గా కిషోర్, ఐకాన్ ఎడ్యుకేషన్ అకాడమీ డైరెక్టర్ వీర బత్తిన అమలదాసు బుస్సే నాగ ప్రసాద్ గారు జవ్వాజి సాఫ్ట్ టెక్ డైరెక్టర్ హేమ గారువెంకటేశ్వరరావు, వేమూరు వేణు, సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్, జర్నలిస్ట్ సునీల్ ప్రభుత్వ ఉపాధ్యాయులు రాజేష్, దిలీప్ గార్లు స్పందన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో భూ రికార్డులు తారుమారు .. సీఎం చంద్రబాబు ఫైర్

**నమస్తే హైదరాబాద్ :** తూర్పుగోదావరి జిల్లా, డిసెంబరు3 వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. ఇవాళ(బుధవారం) తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ప్రసంగించారు సీఎం చంద్రబాబు. వైసీపీ హయాంలో భూములు కబ్జా చేయడానికి 22ఏ విధానం..

వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

వ్యవసాయం ద్వారా ఆరు శాతం ఆదాయం..

'వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉ ంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు..

నదులను అనుసంధానం చేస్తాం..


'జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# రైతు ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండ్

అరకు కాఫీ స్థాయిలో ప్రచారం పొందాలి.. రైతాంగం కోసం త్వరలోనే ప్రణాళిక
పంటను వినియోగదారుకే అమ్మేలా చర్యలు
భూ రికార్డులు తారుమారు చేసిన జగన్
నచ్చనివాళ్ల భూమి నిషేధిత జాబితాలో..
సొంతదారుల హక్కులు నాడు పోగొట్టారు
అవన్నీ సరిచేస్తున్నాం.. సంజీవని తెస్తున్నాం
'రైతన్నా- మీకోసం'లో చంద్రబాబు వెల్లడి
తూర్పు'లోని నల్లజర్ల సభలో నులకమంచంపై
కూర్చుని రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి







**నమస్తే హైదరాబాద్ :** రాజమహేంద్రవరం, నల్లజర్ల, డిసెంబరు 3 "రైతు ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్‌లా ఉండాలి. అరకు కాఫీకి ఇవాళ ఆ బ్రాండ్ లభించింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలి. ఎక్కడో జరుగుతున్న ఉక్రెయిన్-రష్యా యుద్ధం ప్రభావం మన రైతులపై కనిపించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు కోపం వస్తే మన రొయ్య ధర పడిపోయింది. అందువల్ల సమష్టిగా, వినూత్నంగా పనిచేయాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. త్వరలోనే రైతుల కోసం జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రణాళిక అమలు చేయనున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచబోమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం పరిధిలోని నల్లజర్లలో జరిగిన రైతన్నా-మీకోసం కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. "నేను మంచి కన్సల్టెంట్‌ను పెట్టుకున్నా. ప్రపంచ పరిస్థితులను దానివల్ల ముందే గ్రహించగలుగుతున్నా. జటిలమైన వ్యవసాయ సమస్యల పరిష్కారానికీ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుకు అండగా ఉండడానికీ పంచసూత్ర ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం.ఈ సూత్రాలపై అవగాహన కల్పించడం కోసమే 'రైతన్నా-మీకోసం' చేపట్టాం" అని సీఎం వివరించారు. రాష్ట్ర రైతులు తెలివైనవారని, నీరు ఎక్కడ ఉంటే అక్కడకెళ్లి వ్యవసాయం చేస్తారన్నారు. "వ్యవసాయంలో సంక్షోభం వస్తుంటుంది. అది లేకుండా చూసే బాధ్యత నాపై ఉంది. ఇప్పటికే కొంతవరకు నియంత్రించాం. సాగును లాభసాటి చేయడానికి ప్రయత్నిస్తున్నాం. రైతు వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలపై దృష్టిపెట్టాలి. ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలి. అందుకే ప్రతి నియోజకవర్గంలో ఓ ఎంఎస్‌ఎంఈని ఏర్పాటు చేస్తున్నాం. రైతులు పండించిన పంటను నేరుగా వినియోగదారులకు విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు. సమావేశంలో మంత్రులు కందుల దుర్గేశ్, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, తూర్పుగోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి, స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

భూగర్భ జలాలు తగ్గాయి...

"రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 1నాటికి 6.8 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉంటే, తూర్పుగోదావరి జిల్లాలో 18 మీటర్ల లోతులో ఉన్నాయి. దానికి ఇక్కడి పరిస్థితులే కారణం. ఈ ఏడాది రిజర్వాయర్లలో 900 టీఎంసీల నీరు, 700 టీఎంసీల వరకు భూగర్భ జలాలున్నాయి. 20 లక్షల పంపుసెట్లు ఉన్నాయి. వాటితో సాగునీరు, మంచినీరు, పరిశ్రమలకు నీటిఎద్దడి లేకుండా చేస్తాం. గోదావరి-కృష్ణా అనుసంధానంతో ప్రతి ఎకరాకూ నీరందుతుంది. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారతో అనుసంధానం చేస్తాం. పెన్నాకు కూడా తీసుకెళ్తాం. ఈ ఏడాది గోదావరి నీరు ఏడు వేల టీఎంసీలు సముద్రం పాలైంది. 1500 టీఎంసీల కృష్ణా నీరు వృ?థా అయింది. ఇందులో కనీసం 200 టీఎంసీలను వాడుకోగలిగితే కరువన్నమాటే వినపడదు."

పామాయిల్ ఎన్టీఆరే తెచ్చారు

"రాష్ట్రంలో మొదటి పామాయిల్ మొక్కను మలేసియా నుంచి ఎన్టీఆర్ తెచ్చారు. క్రమంగా దాని సాగు పెరిగింది. ఓ సమయంలో ధర పడిపోతే నేనే రాయితీ ఇచ్చి ప్రోత్సహించాను. పామాయిల్ సాగుకు మైక్రో న్యూట్రిషన్లు వాడాలి. ఒక పంటకు లాభం వస్తే అందరూ అదే వేస్తున్నారు. ఒకరు రైస్‌మిల్లు పెడితే అందరూ అవే పెడతారు. అది నష్టం. హెచ్‌డీ బర్లీ పొగాకు మొదట ఎవరూ కొనలేదు. తర్వాత డిమాండ్ ఉండడంతో అందరూ వేసేశారు. ఇవాళ కొనేవారు లేదు. కోకో ఫ్యాక్టరీలు పెరగాలి. మూడు నెలలకు ఒకసారి అందరికీ అన్ని వైద్య పరీక్షలు చేసేలా సంజీవని ప్రాజెక్టు తెస్తున్నాం. కుప్పం-చిత్తూరులో పూర్తి చేశాం. 2030 నాటికి ఎయిడ్స్‌రహిత రాష్ట్రం చేస్తాం."

జాబిల్లి రావే.. అంటే పనులు కావు

"రెవెన్యూ ప్రక్షాళన చేయాలి. జగన్ ఆనాడు రెవెన్యూ రికార్డులు తారుమారు చేశారు. ఆయన మాట వినకపోయినా, చెప్పినట్టు చేయకపోయినా, భూములు ఇవ్వమన్నప్పుడు ఇవ్వకపోయినా, వాటిని 22ఏలో చేర్చారు. సొంతదారులకు హక్కులు లేకుండా చేశారు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఖజానా ఖాళీ అయింది. మేం, పవన్, బీజేపీ కూటమి ఏర్పడితే ప్రజలు అఖండ విజయం ఇచ్చారు. దాంతో మూడు, నాలుగు రెట్లు అభివృద్ధి చేయాలని భావిస్తున్నాం. అయితే, జాబిల్లి రావే...అంటూ చిన్న పిల్లలకు చెప్పినట్టు చెప్పి ఇంట్లో కూర్చుంటే పనులు కావు. గతంలో వైసీపీ విధ్వంసం వల్ల రోడ్లు గుంతలు పడ్డాయి. పూడ్చాం. తుఫాన్ వల్ల మళ్లీ దెబ్బతిన్నాయి. సంక్రాంతిలోపు గుంతలన్నీ పూడ్చేటట్టు ఆదేశాలిచ్చాం."

చార్జీలు పెంచం

"విద్యుత్ చార్జీలు పెంచం. గతంలో కూడా చెప్పాను. మళ్లీ చెబుతున్నాను. రైతు పొలాల్లోనూ సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. సబ్ స్టేషన్లలోనూ ఉత్పత్తి చేస్తాం. మీరు, మేమూ కలిస్తే ఏదైనా సాధ్యమే. మన జీవితాలను మనమే మార్చుకోగలం."

నేను రైస్ తినను: చంద్రబాబు

"మీరేమీ అనుకోకపోతే ఒకటి చెబుతాను. నేను రైస్ తినను. ఎవరు ఏమనుకున్నా లాంగ్‌టైమ్‌లో ప్రకృతి సేద్యమే మార్గం. రాయలసీమలో రాగి అన్నం తినేవారు. ఇటీవల అక్కడ కూడా తగ్గింది. అన్నం అందరికీ అలవాటయింది. ఎన్టీఆర్ కిలో 2 బియ్యంతో అందరూ రైస్ తినడం మొదలు పెట్టారు. ఒక పంట వరి వేసినా రెండో పంట హార్టికల్చర్ వేస్తే ఆదాయం పెరుగుతుంది. గోపాలపురం వంటి మెట్ట ప్రాంతాల్లో తృణధాన్యాలు, ఇతర పంటలు వేయడం లాభదాయకం. పంజాబ్, ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణగా ఉండేవి. ఇవాళ పంజాబ్ నుంచి నెలకు రెండు రైళ్ల నిండా క్యాన్సర్ రోగులు ఢిల్లీకి వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. ఇక్కడ ఆ పరిస్థితి రాకూడదు."

డ్రిప్ పెంచండి.. దాణాకు సబ్సిడీ ఇవ్వండి

నల్లజర్లలో చంద్రబాబును కోరిన రైతులు

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలోని రైతు బొబ్బి ధర్మారావు వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన ప్రకృతి వేదికలో సీఎం చంద్రబాబు నులక మంచంపై కూర్చుని రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు.

పెనుమత్స సుబ్బరాజు (దేవరపల్లి, యర్నగూడెం సొసైటీ అధ్యక్షుడు): గతంలో మా ప్రాంతంలో 250 అడుగుల్లో నీరు పడేది. ఇప్పుడు 400 అడుగులు బోర్లు వేయాల్సి వస్తోంది. ఉద్యానవన పంటలకు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీరందిస్తే నీరు ఆదా అవుతుంది.

సీఎం: నువ్వు ఏ పంటలు పండిస్తున్నావు?

సుబ్బరాజు: పామాయిల్, కోకో సాగు చేస్తూ అంతర్ పంటగా మిరియాలు వేస్తున్నాను.

గుంటముక్కల వేణు (రైతు, నల్లజర్ల): వ్యవసాయంతోపాటు కాజు పరిశ్రమను నిర్వహిస్తున్నాను. దీనిద్వారా రూ.2కోట్ల టర్నోవర్ ఉంటోంది. ఏడాదికి రూ.25 లక్షల వరకు ఆదాయం వస్తుంది. ఆయిల్‌ఫాంలో అరటి సాగు చేసేందుకు సిద్ధమవుతున్నాను. (వేణును సీఎం అభినందించారు)

మార్ని మురళీ (రైతు, నల్లజర్ల): అయిల్‌ఫాం చెట్ల గెలలు కోసేందుకు కూలీలు రావడం లేదు. ఆ చెట్లను తొలగించే ప్రక్రియకు ప్రభుత్వ సాయం అవసరం. నూతన మిషనరీ ఏర్పాటుచేసి చెట్లను నిర్వీర్యం చేయాలి.

సీఎం: (అధికారులతో) మలేసియా నుంచి కొత్త మిషనరీ తీసుకువచ్చే ఏర్పాటు చేయండి.

పాతూరి రమేశ్ (రైతు, అచ్చన్నపాలెం): ఆయిల్‌ఫాం తోటలో విద్యుత్ వైర్లు ఉండడం వల్ల గెలలు కోసే సమయంలో షాక్‌కు గురై రైతులు, రైతు కూలీలు మృతి చెందుతున్నారు. విద్యుత్ వైర్లు తొలగించి కేబుల్స్ వేయాలి.

సీఎం: కేబుళ్లు వేయడం ఖర్చుతో కూడిన పని. విద్యుత్ లైన్లు పక్కకు మార్చాలంటే, అందుకయ్యే వ్యయంలో రైతులు విద్యుత్ శాఖకు 25 శాతం చెల్లిస్తున్నారు. ఆ భారం తగ్గించడానికి యత్నిస్తాం.

గన్నిన సుబ్బారావు (రైతు, నల్లజర్ల): నాకు ఉన్న రెండు ఎకరాల్లో సేంద్రియ వ్యవసాయం చేస్తున్నాను. బస్తా రూ.2,500 వరకు ధర పలుకుతుంది. పశువుల దాణాపై సబ్సిడీ అందించాలి.

సీఎం: పురుగుమందులు,ఎరువుల వినియోగంలో రైతులు జాగ్రత్తగా ఉండాలి.అధికంగా వాడితే క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంటుంది.

చంద్రన్న.. రైతన్న!

నులక మంచంపై కూర్చొని.. కుటుంబ సభ్యుడిగా కుశలమడుగుతూ..

రాజమహేంద్రవరం, నవంబరు 3 సీఎం చంద్రబాబు తీరులో ఈసారి ఏదో మార్పు కనిపిస్తోంది. పెద్ద సభలు.. వేలల్లో జన సమీకరణ.. పెద్ద పెద్ద మైక్ సెట్లు.. గంటల తరబడి ప్రసంగాలు.. ఇలాంటి వాటికి స్వస్తి పలికారని అనిపిస్తోంది. ప్రజలతో మమేకమవుతూ ఇటీవలకాలంలో నిర్వహిస్తున్న సమావేశాలే దీనికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. బుధవారం తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో రైతు బొబ్బి ధర్మరావు వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వేదిక నిర్వహించి ముఖ్యమంత్రి మంచంపై కూర్చుని రైతులతో ముఖముఖి నిర్వహించారు. ఓ చెట్టు కింద నులక మంచంపై సీఎం కూర్చున్నారు. సుమారు 3 గంటలు జరిగిన ఈ కార్యక్రమంలో గంటన్నర ఆయన 75 ఏళ్ల వయసులో అలాగే కూర్చుని రైతులతో మాట్లాడారు. రైతులు కూర్చోడానికి కూడా నులక స్టూల్స్‌ని కడప నుంచి రప్పించారు. ప్రకృతి ఒడిలో.. రైతన్నలతో మమేకమయ్యే విధంగా కలెక్టర్ కీర్తి చేకూరి చొరవ తీసుకొని ఏర్పాట్లు చేయించారు. రాష్ట్రంలో ఇలా సీఎం సభా వేదికను రూపుదిద్దడం ఇదే తొలిసారిగా చెప్పవచ్చు.

# ఉరుసు నిర్వహణకు అన్ని విధాలుగా సహకరిస్తాం..

దెబ్బతిన్న బ్రిడ్జిని పూర్తిగా పటిష్టం చేసేందుకు చర్యలు..
ఉరుసు మహెూత్సవ%శీ%లో కాలినడకన వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాటు..
డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ హామీ..
దర్గా బ్రిడ్జిని పరిశీలించిన సీఈ శివరామాంజనేయులు మరియు తెదేపా సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య..



**నమస్తే హైదరాబాద్ :** ఎన్నో శతబ్దల చరిత్ర కలిగిన కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారీ బాబా దర్గా ఉరుసు మహెూత్సవం నిర్వహణకు వీటిపిఎస్ నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు చీఫ్ ఇంజనీర్ శివరామాంజనేయులు. దర్గాకు వెళ్లే బ్రిడ్జి కిందన తవ్వకాలు జరపడంతో బ్రిడ్జి పునాదులు బలహీన పడటంతో ఉరుసు నిర్వహణ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో బుధవారం నాడు దర్గా మరియు బ్రిడ్జిను పరిశీలించారు సీఈ. తెలుగుదేశం పార్టీ నాయకులు జంపాల సీతారామయ్య తో కలిసి దర్గాను సందర్శించారు. రైల్వే ట్రాక్ నిర్మాణంలో భాగంగా ఇనుప బ్రిడ్జి పునాదులు దెబ్బతిన్నా సంగతి వాస్తవమేనని వీలైనంత త్వరగా పూర్తి భద్రతతో బ్రిడ్జి ప్రతిష్టం చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఉరుసు సమయంలో భక్తుల సౌకర్యార్థం కాలినడక మార్గం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉరుసు మహెూత్సవాలకు సదుపాయాల కల్పనకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు చీఫ్ ఇంజనీర్. అనంతరం జంపాల సీతారామయ్య మాట్లాడుతూ ఉరుసు నిర్వహణకు ఎంపీ కేసినేని శివనాథ్,ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ జిల్లా కలెక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారని, త్వరలో పూర్తి ఏర్పాట్లపై కలెక్టర్ చర్యలు తీసుకుంటారని తెలిపారు. అల్తాఫ్ బాబా మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే కలెక్టర్ స్పందించి వెంటనే సమస్యలకు పరిష్కారం చూపాలని, ఉరుసు నిర్వహణకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సీఈ శ్రీధర్, ఎస్ఈ,ఇతర అధికారులు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, దర్గా ముజావర్లు పాల్గొన్నారు.

# విశాఖకు మరో గ్లోబల్ డేటా సెంటర్

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 3 రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖపట్నం డేటా సెంటర్లకు కేంద్రంగా మారుతోంది. గూగుల్ డేటా సెంటర్ ప్రతిపాదన.. మరిన్ని గ్లోబల్ సంస్థలు విశాఖలో డేటా సెంటర్లు ఏర్పాటు చేసేందుకు దారి చూపుతోంది. తాజాగా ప్రముఖ ఐటీ సంస్థ కంట్రోల్-ఎస్ విశాఖలో 350 మెగావాట్ల డేటా సెంటర్ స్థాపించేందుకు ముందుకొచ్చింది. విశాఖలో డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే పలు కంపెనీలు ప్రతిపాదనలను సమర్పించాయి. వీటిని పరిశీలించిన ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. విశాఖలో రెవెన్యూ అధికారులతో కలసి ప్రతిపాదిత భూములను పరిశీలించాలని వాటికి సూచించింది. బుధవారం విశాఖలో రెవెన్యూ అధికారులతో కలసి కంట్రోల్-ఎస్ సంస్థ ప్రతినిధులు భూములను పరిశీలించారు. అలాగే గ్లోబల్ స్థాయిలో ప్రఖ్యాతి గాంచిన ఓ దేశీయ సంస్థ ప్రతినిధులు, మరో ప్రఖ్యాత సంస్థ ప్రతినిధులు కూడా విశాఖలో భూములు పరిశీలించారు. ఈ భూముల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ సానుకూల ప్రతిపాదనలు ఇస్తే.. వాటిని ఎస్ఐపీసీ, ఎస్ఐపీబీ, ఆ తర్వాత ఈ నెల 25న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ఆమోదించనున్నారు. ఈ మూడు డేటా సెంటర్లు విశాఖలోనే ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉండటంతో.. ఉత్తరాంధ్రలోని సముద్ర తీర ప్రాంతం డేటా సెంటర్లతో నిండిపోనుంది.







# రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్న జగ్గారెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణలో రాజకీయాలు చేసుకోవచ్చని, ఆయనను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. అయితే, జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని విమర్శిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందిందని ఆరోపించారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి, ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమని, కేసీఆర్ కుటుంబం ఉద్యమం జరుగుతున్నప్పుడే రాజకీయంగా ఎదిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.విలువల్లేని రాజకీయాలు ఏమాత్రం మంచిది కాదని ఆయన హితవు పలికారు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి మరోసారి ఇష్టానుసారంగా మాట్లాడవద్దని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని గుర్తు చేశారు. కేటీఆర్ తెలంగాణలో రాజకీయం చేసుకోవచ్చని, కానీ రాహుల్ గాంధీని విమర్శించవద్దని ఆయన తేల్చి చెప్పారు.

# సినిమా



## షాకుల మీద షాకులు..

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే.. పాపం ఈ ముద్దుగుమ్మకు అదృష్టం కలిసి రావడం లేదు. ఏ సినిమా చేసిన అది ఫ్లాప్ అవుతుంది. స్పెషల్ సాంగ్ చేసినా కూడా ఆ సినిమా ఫ్లాప్ అయ్యింది. రీసెంట్ డేస్ లో ఈ అమ్మడు నటించిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి. ఏ భాషలో నటించినా ఆ సినిమాలు హిట్ అవడం లేదు.. గత కొద్దిరోజులుగా పూజా హెగ్డే నటించిన సినిమాలన్నీ నిరాశపరిచాయి. అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ప్రభాస్, రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ తదితర తెలుగు స్టార్ నటులందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే వరుస హిట్లే కాదు.. ఆ తర్వాత వచ్చిన ఫ్లాపులు అమ్మాడి కెరీర్ ను అయోమయంలో పడేశాయి. రాధేశ్యామ్, ఆచార్య, బీస్ట్ చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో పూజా సైలెంట్ అయ్యింది. కొన్నాళ్లుగా తెలుగు, తమిళంలో అవకాశాలు తగ్గిపోవడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడ కూడా ఫ్లాపులే ఎదురుకావడంతో కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉండిపోయింది.ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ ముద్దుగుమ్మకు వచ్చిన అవకాశాలు కూడా వెనక్కి వెళ్ళిపోతున్నాయని తెలుస్తుంది. రీసెంట్ గా కూలి సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. సాంగ్ హిట్ అయ్యింది కానీ సినిమా ఫ్లాప్ అయ్యింది. ఇటీవలే పూజా హెగ్డేకు ఓ క్రేజీ ఆఫర్ వచ్చిందని టాక్. దర్శకుడు, నటుడు, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ నటిస్తున్న కాంచన 4 సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుందని ఫిలిం సర్కిల్‌లో వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు పూజా స్థానంలోకి మరో ముద్దుగుమ్మను సెలక్ట్ చేశారని తెలుస్తుంది. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్న పూజా హెగ్డే కు కాంచన 4 బంపర్ ఆఫర్ అనే చెప్పాలి.ఈ సినిమాతో పూజాహెగ్డే బ్యాడ్ లక్ వదిలి తిరిగి హిట్ ట్రాక్ లోకి వస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఇప్పుడు కాంచన 4లోకి మరో హీరోయిన్ నటిస్తుందని తెలుస్తుంది. ఆమె ఎవరో కాదు అందాల భామ రష్మిక. పూజా ప్లేస్ లో కాంచన 4లో రష్మిక నటిస్తుందని టాక్ ఇప్పుడు ఫిలిం సర్కిల్ లో చక్కర్లు కొడుతుంది. ప్రస్తుతం రష్మికాకు పాన్ ఇండియా క్రేజ్ ఉంది. బాలీవుడ్ లోనూ ఈ ముద్దుగుమ్మకు విపరీతమైన క్రేజ్ ఉంది. అందుకే రష్మికాను కంచన4 లోకి తీసుకున్నారని అంటున్నారు. అలాగే ఈ సినిమాలో రష్మిక దయ్యంగా కనిపించనుందని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.





## పాలు తాగినప్పుడు ఇలాంటి ఆహారాలు అస్సలు తినకూడదు.

పాలు మన రోజువారీ ఆహారంలో అత్యంత పోషకమైన భాగాలలో ఒకటిగా చెబుతారు. పాలు శరీరానికి కావాల్సిన బలాన్ని అందిస్తాయి. శరీర పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పాలు కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి పుష్కలంగా కలిగి ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి సహాయపడతాయి. కానీ పాలను కొన్ని రకాల ఆహారాలతో కలిపి అస్సలు తీసుకోకూడదు. అవేంటో ఇక్కడ చూద్దాం

చాలా మందికి పాలు అన్ని రకాల ఆహారాలతో తీసుకోకూడదని తెలియదు. అలాంటప్పుడు పాలను కొన్ని రకాల ఆహారాలతో కలిపి తీసుకోవటం వల్ల లాభాలకంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. పాలతో కలిపి ఎప్పుడూ తినకూడని ఆహారాలు కొన్ని ఉన్నాయి. ఈ కాంబినేషన్ శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

పాలు నారింజ, నిమ్మ, జామ, ఇతర పుల్లని పండ్లు పాలతో కలిపి ఎప్పుడూ తీసుకోకూడదు. ఈ కాంబినేషన్ తీసుకుంటే అవి కడుపులో పాలు గడ్డ కట్టేలా చేస్తాయి. దీని వలన అజీర్ణం, కడుపు ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలను కలిగిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం పాలు, చేపలను కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది. చర్మంపై మచ్చలు, అలర్జీలు లేదా దద్దుర్లు వచ్చే అవకాశం ఉంది. పాలు, ఉప్పు కలిగిన ఆహారాల కలయిక జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. శరీర జీవక్రియ ప్రక్రియను బలహీనపరుస్తుంది. ఇది భారంగా, అసౌకర్యంగా ఉంటుంది.పాలతో ఊరగాయ తినడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ సమస్యలు వస్తాయి. ఎందుకంటే పులియబెట్టడం, మసాలా దినుసులు పాలు చల్లదనాన్ని దెబ్బతీస్తాయి. పాలతో ఉల్లిపాయలను తీసుకోవడం హానికరం అని చెబుతారు. ఎందుకంటే ఇది శరీరంలో వేడిని, విషాలను పెంచుతుంది. ఇది జీర్ణవ్యవస్థలో అసమతుల్యతకు దారితీస్తుంది. పాలు, ముల్లంగిని కలిపి తీసుకోవడం వల్ల చర్మ అలర్జీలు, దురద లేదా పుండ్లు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే వాటి వ్యతిరేక లక్షణాలు శరీర సమతుల్యతను దెబ్బతీస్తాయి.



## బఠానీ తొక్కలో ఏముందో తెలుసా..?

మనం బఠానీ తొక్కలను పనికిరానివిగా భావించి చెత్తబుట్టలో పడవేస్తుంటాం. దాదాపుగా అందరూ ఇదే తప్పు చేస్తుంటారు. ఆరోగ్యానికి అసలైన సంపద ఈ తొక్కలోనే ఉందని మీకు తెలిస్తే షాక్ అవుతారు. బఠానీ తొక్కలు దాని ధాన్యాల మాదిరిగానే ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. బఠానీ తొక్కల్లో విటమిన్లు, ఖనిజాలు కంటి చూపు, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు బఠానీ తొక్కలు ఎక్కువగా తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది. శీతాకాలంలో పచ్చి బఠానీలు పుష్కలంగా లభిస్తాయి. మీరు వాటిని పులావ్, బంగాళాదుంప-బఠానీ కూర, మటర్ పన్నీర్‌లో ఎక్కువగా మిక్స్ చేసి వండుతుంటారు. అయితే, మీరు వాటిని తొక్క తీసినప్పుడు అది పనికిరానిదని భావించి తొక్కను చెత్తబుట్టలో పడేస్తుంటారు. అయితే, ఈ తొక్కలో అనేక పోషకాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, దానిని పడేసి పొరపాటు చేయవద్దు అంటున్నారు. పచ్చి బఠానీ తొక్క గొప్ప ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం..శీతాకాలంలో పచ్చి బఠానీలు పుష్కలంగా లభిస్తాయి. ఆయుర్వేదం, శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, బఠానీ గింజల మాదిరిగానే వాటి తొక్కలు కూడా ఆరోగ్యానికి ఒక వరంలా పనిచేస్తాయి.. తాజా బఠానీ పెంకులు అనేక ప్రయోజనకరమైన లక్షణాలను కలిగి ఉంటాయి. ఆయుర్వేదంలో వాటిని జీర్ణ సహాయకులుగా, శరీరానికి పోషకమైనవిగా పరిగణిస్తారు.బఠానీ తొక్కల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపుకు మేలు చేస్తుంది. ఫైబర్ కడుపును శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. గ్యాస్ ఏర్పడకుండా నిరోధిస్తుంది. ఇది కడుపు నెమ్మదిగా, హాయిగా పనిచేయడానికి సహాయపడుతుంది.ఫైబర్ అధికంగా ఉండే ఆహారం మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది. తద్వారా మీరు తక్కువ తినేలా చేస్తుంది. తొక్క తీసిన కూరగాయలు లేదా చట్నీలు తినడం వల్ల తరచుగా ఆకలి బాధలు రాకుండా ఉంటాయి. అందువల్ల, బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి ఈ తొక్కలు ఉపయోగపడతాయి.బఠానీ పెంకుల్లో రాగి, విటమిన్లు సి, కె, పొటాషియం, కాల్షియం వంటి అనేక ఇతర పోషకాలు కూడా ఉన్నాయి. పొటాషియం శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ఇది గుండె సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. ఎముకలు, దంతాలను బలోపేతం చేయడానికి కాల్షియం ఒక ముఖ్యమైన పోషకం. అయితే రాగి శరీరం శక్తి ఉత్పత్తి ప్రక్రియ. రక్త నిర్మాణంలో పాత్ర పోషిస్తుంది.విటమిన్ సి శరీరం రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. దానిని బలపరుస్తుంది. విటమిన్ కె సాధారణ రక్తం గడ్డకట్టడానికి సహాయపడుతుంది. ఎముకలను బలపరుస్తుంది. తొక్కలోని కెరోటినాయిడ్స్ వంటి సహజ రసాయనాలు కూడా కళ్ళకు ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. ఈ సమ్మేళనాలు సాధారణ కంటి కణాల పనితీరును నిర్వహించడానికి, కాంతి నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి.బఠానీ తొక్కలను ఎలా ఉపయోగించాలి: మీరు బఠానీ తొక్కలతో కూరలు, చట్నీ వంటివి తయారు చేసుకోవచ్చు. మీకు కొత్త రకమైన చట్నీ కావాలంటే మీరు బఠానీ తొక్కలతో చట్నీ కూడా తయారు చేసుకోవచ్చు. దీనిని రోటీ, పూరీ, పరాఠా, అన్నం, పప్పు, ఏదైనా స్నాక్, చాట్, సమోసా, పకోడా మొదలైనవి కూడా వాటితో తినవచ్చు.

## క్లాస్ కాదు మాస్..

భారత జట్టు తాత్కాలిక కెప్టెన్ కేఎల్ రాహుల్ దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో మెరిశాడు. ఈ మ్యాచ్‌లో రాహుల్ కేవలం 43 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 66 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్ ఆడి, టీమిండియా స్కోరును 350 మార్కు దాటించాడు. మొదటి మ్యాచ్‌లోనూ (60 పరుగులు) కీలక ఇన్నింగ్స్ ఆడిన రాహుల్, ఈ సిరీస్‌లో డెత్ ఓవర్లలో కీలక పరుగులు చేయడంలో తనను తాను అత్యుత్తమ ఫినిషర్‌గా నిరూపించుకుంటున్నాడు.కేఎల్ రాహుల్ ఇప్పుడు వన్డే ఇంటర్నేషనల్స్ లో సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. 2023 నుంచి డెత్ ఓవర్లలో (అంటే 41 నుంచి 50 ఓవర్ల మధ్య) అత్యధిక పరుగులు చేసిన ప్రపంచంలోనే మూడో బ్యాట్స్‌మెన్గా నిలిచాడు. ఈ గణాంకాలు అతని ఫినిషింగ్ సామర్థ్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. రాహుల్ 2023 నుంచి 142.76 స్ట్రైక్ రేట్‌తో డెత్ ఓవర్లలో మొత్తం 424 పరుగులు సాధించాడు. ఈ విషయంలో అతను అత్యధిక పరుగులు చేసిన భారతీయ బ్యాట్స్‌మెన్గా రికార్డు సృష్టించాడు.

రికార్డుల లిస్ట్

ఈ అత్యధిక పరుగుల జాబితాలో దక్షిణాఫ్రికా ఆటగాడు డేవిడ్ మిల్లర్ 168.11 స్ట్రైక్ రేట్‌తో 464 పరుగులతో మొదటి స్థానంలో ఉన్నాడు. శ్రీలంకకు చెందిన చరిత్ అసలంక 147.97 స్ట్రైక్ రేట్‌తో 438 పరుగులతో రెండో స్థానంలో ఉండగా, కేఎల్ రాహుల్ 424 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన గ్లెన్ ఫిలిప్స్ (413 పరుగులు) నాలుగో స్థానంలో ఉన్నాడు.సిరీస్‌పై భారత్ పట్టు

దక్షిణాఫ్రికాతో జరిగిన ఈ రెండు వన్డేల్లోనూ భారత బ్యాట్స్‌మెన్‌లు భారీ స్కోర్లు నమోదు చేశారు. మొదటి మ్యాచ్‌లో 349 పరుగులు చేసిన భారత్, రెండో మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ (102), రుతురాజ్ గైక్వాడ్ (105) సెంచరీలతో పాటు కేఎల్ రాహుల్ మెరుపు ఇన్నింగ్స్ కారణంగా 358 పరుగుల భారీ టార్గెట్‌ను సఫారీలకు ఇచ్చింది. ఈ భారీ స్కోర్‌ను గనుక రాయ్‌పూర్‌లో భారత్ డిఫెండ్ చేసుకోగలిగితే, మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకుని అజేయ ఆధిక్యాన్ని సాధిస్తుంది.



## సిరీస్ సమం చేసిన సఫారీలు

ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియంలో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు అద్భుతమైన పోరాటం చేసి చారిత్రక విజయాన్ని అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, సెంచరీ హీరోలు విరాట్ కోహ్లీ (102), రుతురాజ్ గైక్వాడ్ (105)ల వీరోచిత ఇన్నింగ్స్‌లతో సఫారీల ముందు 359 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. అయితే ఎయిడెన్ మార్క్రమ్, మాథ్యూ బ్రీట్జ్‌కే, డేవాల్డ్ బ్రెవిస్‌ల అద్భుత ప్రదర్శనతో సౌతాఫ్రికా ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు ఓపెనర్లు రోహిత్ శర్మ (14), యశస్వి జైస్వాల్ (22) శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ ఇద్దరూ అసాధారణంగా ఆడారు. రుతురాజ్ గైక్వాడ్ తన తొలి వన్డే సెంచరీని (83 బంతుల్లో 105) సాధించగా, విరాట్ కోహ్లీ తన 84వ అంతర్జాతీయ సెంచరీని (93 బంతుల్లో 102) పూర్తి చేశాడు. వీళ్లిద్దరూ కలిసి మూడో వికెట్‌కు 195 పరుగుల భారీ భాగస్వామ్యం అందించారు.

వీరిద్దరూ ఔటయ్యాక, తాత్కాలిక కెప్టెన్ కేఎల్ రాహుల్ (43 బంతుల్లో 66 నాటౌట్), రవీంద్ర జడేజా (24 నాటౌట్) కలిసి ఆఖర్లో 69 పరుగుల కీలక భాగస్వామ్యం అందించి స్కోరును 358/5కి చేర్చారు. సౌతాఫ్రికా తరపున మార్కో జాన్సెన్ రెండు వికెట్లు తీశాడు.

సౌతాఫ్రికా ఛేజింగ్

359 పరుగుల లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా క్వాలిటీ ఛేజింగ్ చేసింది. ఓపెనర్ క్వింటన్ డికాక్ (8) త్వరగా ఔటైనా, ఎయిడెన్ మార్క్రమ్, కెప్టెన్ టెంబా బావుమా (46) రెండో వికెట్‌కు 101 పరుగులు జోడించారు. అద్భుతంగా ఆడిన మార్క్రమ్ 88 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేసి, మొత్తం 98 బంతుల్లో 110 పరుగులు (10 ఫోర్లు, 4 సిక్స్‌లు) చేసి కీలక పాత్ర పోషించాడు.

మార్క్రమ్ ఔటైన తర్వాత కూడా మాథ్యూ బ్రీట్జ్‌కే (64 బంతుల్లో 68), యువ హిట్టర్ డేవాల్డ్ బ్రెవిస్ (34 బంతుల్లో 54, 5 సిక్స్‌లు) చెలరేగి ఆడారు. వీరి హాఫ్ సెంచరీల కారణంగా సౌతాఫ్రికా విజయం దిశగా దూసుకెళ్లింది. డీ జార్జి రిటైర్డ్ హర్ట్ అవ్వడం, జాన్సెన్ (2) వికెట్ కోల్పోయినా, చివరి ఓవర్లలో ఆడిన ఆటగాళ్లు ప్రశాంతంగా పరుగులు రాబట్టి లక్ష్యాన్ని ఛేదించారు.తుది ఫలితం

సౌతాఫ్రికా ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించి, ఉత్కంఠభరితంగా జరిగిన రెండో వన్డేలో విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఇప్పుడు 1-1తో సమం అయ్యింది. సిరీస్ విజేతను నిర్ణయించే మూడో, చివరి వన్డేపై ఇప్పుడు అందరి దృష్టి ఉంది. మూడో వన్డే డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరుగనుంది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..